



# విజయభాను


46 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు



విశాఖపట్నం, శుక్రవారం 06-10-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 48 సంచిక : 24 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## కేంద్ర మంత్రులతో సీఎం జగన్ భేటీ



ఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌ను సీఎం జగన్ కలిశారు. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు, ఇతర అంశాలపై చర్చించారు.పోలవరం నిధులను త్వరగా విడుదల చేయాలని వినతి,సీఎం వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం నేడు ఉదయం విజ్ఞాన్ భవన్‌లో వామపక్ష తీవ్రవాదం నిర్మూలనపై జరిగే సదస్సులో సీఎం పాల్గొననున్నారు. నేడు రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సీఎం జగన్ సమావేశం కానున్నారు.



## అద్భుతంగా పాలిస్తే.. వచ్చే ఎన్నికల్లో గెలవాలి

**మీరు భయపడుతున్నారంటే.. మాకు బలం ఉందని ఒప్పుకున్నట్లే.**

**అధికారంలోకి రాగానే మద్యం ధరలు తగ్గిస్తాం**

**వారసత్వపు రాజకీయాలతో ఇబ్బందేం లేదు**


**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



ముదినేపల్లి: 'రోడ్లు వేయలేని ముఖ్యమంత్రికి ఓట్లు వేయాలా' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెదేపా, జనసేన కలిస్తే వైకాపా ఎందుకు భయపడుతోందని అన్నారు. మొత్తం 175 సీట్లు వైకాపాకే వస్తున్నాయని చెబుతున్నారని, అలాంటప్పుడు ఇంత భయపడాల్సిన అవసరం ఏంటని ఆయన అన్నారు. వారాహి యాత్రలో భాగంగా

తరువాయి 2లో..

## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై
# విచారణ వాయిదా



విజయవాడ, (విజయభాను న్యూస్) : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. శుక్రవారం మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. ఈ రెండు పిటిషన్లపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి.

చంద్ర బాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ప్రమోద్ కుమార్ దూబే వాదిస్తూ స్కిల్ కేసుతో చంద్రబాబుకు సంబంధం లేదని అన్నారు. రెండేళ్ల తర్వాత రాజకీయ కారణాలతో ఈ కేసులో ఇరికించారని కోర్టుకు వివరించారు. " డిజైన్ టెక్ సంస్థతో ఇతర సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. చంద్రబాబు సీఎం హోదాలో మాత్రమే నిధులు మంజూరు చేశారు. ఒప్పందం ప్రకారం 40 సెంటర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 2లక్షల మందికి పైగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. అంతా ఓపెన్‌గానే జరిగింది.. ఇందులో స్కామ్ ఎక్కడుంది చంద్రబాబు పాత్ర ఏముంది?ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. ఆయన అవినీతి చేసినట్లు ఆధారాలు కూడా చూపించలేదు. సీఐడీ కస్టడీలో విచారణకు చంద్రబాబు సహకరించారు. మరోసారి ఆయన కస్టడీ అవసరం లేదు. విచారణ సాగదీయడానికే కస్టడీ పిటిషన్ వేశారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలి" అని కోర్టును కోరారు. సీఐడీ తరఫున పొన్నవోలు వాదనలు వినిపిస్తూ ఒప్పందంలో ఉల్లంఘనలు జరిగాయన్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు ఒప్పందం అమలు

తరువాయి 2లో..

## భయంతో పనిచేస్తున్నాం.. సీజేఐకి మీడియా సంస్థల లేఖ

ఢిల్లీ: దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ )కు లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా.. వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనిచేసే

తరువాయి 2లో..




## వ్యాపార రంగాలలో విభిన్న ఆలోచనలతో
# ముందుకు సాగాలి

**రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమరనాధ్**





విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వై.ఎస్.ఆర్ చేయూత, అమ్మవడి, ఆసరా వంటి ఎన్నో అభివృద్ధి , సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, రాష్ట్రంలో ఇళ్ల పట్టాలను కూడా వారి పేరునే ఇవ్వడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమరనాధ్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక హోటల్ లో జరిగిన మహిళా పారిశ్రామిక వేత్తల వర్క్ షాప్ కు మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై .ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందని, మహిళా పారిశ్రామిక వేత్తలకు అవసరమైన అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలను అందించడం జరుగుతోందన్నారు. మహిళలు వివిధ వ్యాపార రంగాలలో విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 36 ఇన్క్యుబేషన్ సెంటర్లు ఉన్నాయని, ఎంటర్ ప్రిన్యూర్స్ అభివృద్ధికి విజయవంతం కావడానికి, మెంటారింగ్ మరియు నెట్ వర్కింగ్ ముఖ్యమైన అంశాలని వివరించారు. వారికి వ్యాపార రంగానికి చెందిన నాలెడ్జి మరియు మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ అవసరమన్నారు. విభిన్న ఆలోచనలతో ముందుకు వచ్చి వివిధ రంగాలలో వ్యాపారాలను నిర్వహించాలన్నారు.

రాష్ట్రంలో మూడు ప్రాంతాలు, విశాఖ, విజయవాడ, తిరుపతి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయని నాస్కామ్ పేర్కొందన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలో అడుగు పెట్టిన వారు ఎన్నో అపజయాలను ఎదుర్కొంటారని, అయితే వారు దానిని వారు పాఠాలు అనుకొని ముందుకు సాగి విజయాలను స్వంతం చేసుకోవాలన్నారు. వివిధ రంగాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉందని, భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ

తరువాయి 2లో..

## వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్.. ప్రేక్షకులు లేక వెలవెలబోయిన స్టేడియం..

ఢిల్లీ : 2023 అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది. నాలుగేండ్లకోసారి నిర్వహించే ఐసీసీ ప్రతిష్మాతక వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు షురూ అయ్యాయి. తొలిసారి భారత్ ఒంటరిగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగాటోర్నీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ప్రారంభమైంది. ఇంగ్లాండ్ న్యూజిలాండ్ మధ్య పోరుతో టోర్నీ ఆరంభమైంది. అయితే, టోర్నీ తొలిమ్యాచ్ అంటే ఎలా ఉండాలి.. ప్రేక్షకులకు కిక్కిచ్చేలా ఉండాలి. ప్రేక్షకుల హడావుడి, ఈలలు, చీర్స్, గెంతులు ఇలా ఒకటేంటి.. ప్రేక్షకుల సందడి మధ్య రెండు జట్లు తలపడుతుంటే చూసేందుకు రెండూ కళ్లూ చాలవు. కానీ నేడు జరుగుతున్న మ్యాచ్ మాత్రం ఎంతో చప్పగా, బోరింగా సాగుతోంది. డిఫెండింగ్ ఛాంప్ ఇంగ్లండ్, గత వరల్డ్ కప్ రన్నర్ న్యూజిలాండ్ జట్లు మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల సందడి కరవైంది. దాదాపు 1.5 లక్షల మేర సీటింగ్ కెపాసిటీ కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్దదైన నరేంద్ర మోదీ స్టేడియంలో ప్రేక్షకులు లేక

తరువాయి 2లో..





Star Facilities with Economic Price
@999/-

Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker • Lift facility
- Coffee / Tea Maker • WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Standby Generator
- Complimentary Mineral Water Bottle



Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555


## అసెంబ్లీ ఎన్నికల వేళ.. అభ్యర్వర్లతో
# ఎన్నికల సంఘం కీలక భేటీ




ఢిల్లీ: ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న వేళ.. ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. చివరకు ఎన్నికల అబ్జర్వర్లతో కీలక భేటీకి సిద్ధమైంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన తుది వ్యూహాన్ని ఖరారు చేసేందుకు శుక్రవారం (అక్టోబర్ 6న) దిల్లీలో సమావేశం కానుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థంగా అమలు చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణపై ధనం, కండ బలం ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన వ్యూహాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేయనుంది. ఇందుకోసం పోలీసులు, వ్యయాల, సాధారణ విభాగాలకు సంబంధించిన పరిశీలకులతో శుక్రవారం మొత్తం సమీక్ష జరిపి.. తుది ప్రణాళిక ఖరారు చేయనుంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాజస్థాన్, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం బృందం..

తరువాయి 2లో..

## ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన క్రీడాకారులకు సీఎం జగన్ అభినందనలు



అమరావతి: ఏషియన్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించిన క్రీడాకారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఆర్చరీ విభాగంలో స్వర్ణం సాధించిన వీజే.సురేఖ, పరిణీత్, అదితిగోపీచంద్ స్వామిలకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడకు చెందిన సురేఖ సాధించిన విజయంపై రాష్ట్రమంతా గర్వపడుతోందన్న సీఎం.. తెలుగు జెండా రెపరెపలాడుతోందంటూ ట్వీట్ చేశారు. ఆసియా క్రీడలు-2023లో ఆర్చరీ కాంపౌండ్ వుమెన్స్ టీమ్ విభాగంలో భారత్ అదరగొట్టింది. చైనాలోని హెంగ్జూ వేదికగా గురువారం నాటి ఫైనల్లో చైనీస్ తైపీని ఓడించి స్వర్ణం గెలిచింది. బంగారు తల్లులు వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్ణీత్ కౌర్ ఈ మేరకు దేశానికి మరో పసిడి పతకం అందించారు.

# ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ప్రణాళిక



మధురవాడ ( విజయభాను న్యూస్) : మధురవాడ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ గణనీయంగా పెరగడంతో విశాఖ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పీఎంపాలెం క్రైం, లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఎండాడ, కార్ షెడ్, మధురవాడ, కొమ్మాది లాంటి ప్రధాన కూడలిలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టారు.

కార్ షేడ్ కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ లో బాగంగా ఉదయం 8 నుంచి 10 వరకు అలాగే సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు కూడా నియంత్రణ లో బాగంగా సుమారు నెల రోజుల పాటు నిర్వహించ నున్నారు... ముఖ్యంగా ఎండాడ నుంచి బోయపలేం వరకు కూడా ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా తగు చర్యలు తీసు కుంటున్నారు.

సిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా భారీ వాహనాలను రూటు మార్పు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఏసీపీ జాన్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నార్త్ ఏసీపీ జాన్ మనోహర్, లా అండ్ ఆర్డర్ సీఐ రామకృష్ణ, ట్రాఫిక్ సీఐ వెంకటరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ.. అబ్జర్వర్లతో ఎన్నికల సంఘం కీలక భేటీ

క్షేత్రస్థాయి పరిస్థితులపై ఇప్పటికే సమీక్షలు జరిపింది. ఎన్నికల సన్నద్ధతపై అధికారులకు అవసరమైన సూచనలు చేసింది. ఈ క్రమంలోనే వివిధ విభాగాల ఎన్నికల పరిశీలకులతో శుక్రవారం కీలక సమావేశం జరపనునంది. మిజోరం అసెంబ్లీకి గడువు ఈ డిసెంబర్ 17తో ముగుస్తుంది. కాగా తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల అసెంబ్లీల కాలపరిమితి వచ్చే ఏడాది జనవరి వరకు ఉంది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో నవంబర్–డిసెంబర్ నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో భారాస, మధ్యప్రదేశ్‌లో భాజపా అధికారంలో ఉండగా.. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో మాత్రం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఇక మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో కొనసాగుతోంది. ఇదిలాఉంటే, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై వరుస సమీక్షలు ముగిసిన నేపథ్యంలో.. మరికొన్ని రోజుల్లోనే ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.



*విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో ఉన్న పలు సమస్యలపై దక్షిణ నియోజకవర్గం వాసుపల్లి గణేష్ కుమార్ 35 వార్డ్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ విల్లురీ భాస్కరరావు వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వార్డ్ సమస్యలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమారత్వరలోనే సమస్యలు తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ నాయన మళ్ళీ బాబు ధర్మకర్తలు భక్తి మంగరాజు వార్డ్ వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీ శంకర్ సచివాలయం కన్వీనర్లు వార్డు గృహ సారధులు వైసిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు*

## జూనియర్ కాలేజెస్ గేమ్స్ అసోసియేషన్ క్రీడల్లో శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



అక్కయ్యపాలెం, **(విజయభాను న్యూస్) :** శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ కాలేజెస్ గేమ్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఇండోర్ మరియు అవుట్ డోర్ గేమ్ లలో ఛాంపియన్ లుగా నిరూపించబడ్డారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి.ఆర్.ఎస్. వర్మ గారు మాట్లాడుతూ ఈ విజయం మా విద్యార్థుల డేర్ డెవిల్ వైఖరిని బయటకు తెస్తుంది. మరియు వారి సామర్థ్యాన్ని మించి పెద్దగా కలలు కనేలా ఇతరులను ప్రేరేపిస్తుందని అన్నారు. ఈరోజు మీరు రేసును గెలుస్తారు. ఎందుకంటే మీరు గెలవగలరని మీరు. విశ్వసిస్తారు. మీ జీవితాలలో చాలా అడ్డంకులు ఉంటాయి, కాబట్టి దానికి సిద్ధంగా ఉండండి అని వివరించారు. సీనియర్ ఇంటర్ M.P.C విద్యార్థి పి. వాసుదేవ పాత్రుడు బాక్సింగ్ పోటీల్లో జూనియర్ కాలేజెస్ గేమ్స్ అసోసియేషన్ ద్వారా నిర్వహించబడిన జిల్లా జట్టుకు ఎంపికై అండర్–19 క్యాటగిరి రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ కు ఎంపికయ్యాడు. లాన్ టెన్నిస్ లో సీనియర్ ఇంటర్ C.E.C విద్యార్థిని హర్షిణి విశ్వనాధ్ మరియు జూనియర్ BI.P.C విద్యార్థిని మోక్ష ధనుంజయ్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్–19 వైజాగ్ జిల్లా క్రికెట్ జట్టుకు సీనియర్ ఇంటర్ M.P.C విద్యార్థి G. దుర్గాప్రసాద్ మరియు సీనియర్ M.E.C విద్యార్థి నవీన్ ఎంపికయ్యారు. ఫుట్ బాల్ అండర్–19 క్యాటగిరి లో JEE విద్యార్థి T. శ్రేయస్ వర్మ విశాఖ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. జూనియర్ కాలేజెస్ గేమ్స్ అసోసియేషన్ క్రీడలలో ప్రతిభ చూపించిన తమ విద్యార్థులకు శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ బి.రవిపాత్రుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు



41 వ వార్డు పరిధి జ్ఞానాపురం జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీ నందు జరుగుతున్న చేపల మార్కెట్ పనులను 41 వ వార్డు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు & జెసిఎస్ అర్బన్ క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ పర్యవేక్షించారు. నాణ్యతను పాటించాలని సూచించారు. త్వరితగతిన పని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి చేపల మార్కెట్ అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా వేగవంతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ వర్క్ ఏ.ఈ సతీష్ , 41 వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ వెలంగిని రావు , కన్వీనర్లు చుక్కా శ్యాంసుందర్ రెడ్డి, కళ్యాణ్, ప్రభాత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీ ఎస్ ఎన్ ఎల్ ఆదాయ లక్ష్యం రూ. వెయ్యి కోట్లు

## – చీఫ్ జనరల్ మేనేజర్ శేషాచలం




దాబాగార్డన్స్ ( విజయభాను న్యూస్): బీ ఎస్ ఎన్ ఎల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం లక్ష్యం రూ వెయ్యి కోట్లు అని బీ ఎస్ ఎన్ ఎల్ అంధ్ర ప్రదేశ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం అన్నారు. దాబాగార్డన్స్ లో గల సంస్థ కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. దేశంలోనే పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలలో ఇది ఒకటి అన్నారు. సంస్థ కేపిటల్ షేర్ 1.50 లక్షల కోట్లు అని తెలిపారు. ఫైబర్ నెట్ , ఇంటర్ నెట్ సదుపాయాలు అందుబాటు ధరలకే అందిస్తున్నాము అన్నారు. గత మూడేళ్లుగా లాభాల బాటలో నడుస్తుంది అని పేర్కొన్నారు. సంస్థ టర్నోవర్ రూ. 19 వేల కోట్లలో ఏ పి సర్కిల్ లో ఆదాయం రూ. 700 కోట్లు వుందని, గత ఏడాది తో పోలిస్తే పది శాతం ఆదాయం పెరిగింది అన్నారు.

వెయ్యి కోట్ల ఆదాయం జనరెట్ చేయాలని లక్ష్యంగా వుంది అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో 4 జీ సేవలు కోసం లక్ష పరికరాలు కోసం ఆర్డర్ ఇచ్చాము అన్నారు. రాష్ట్రంలో 4 జీ సేవలకు విశాఖకు ప్రాధాన్యత ఇస్తాము అన్నారు. పంజాబ్ లో 4 జీ అమలు విజయ వంతం అయ్యింది అన్నారు. ఏ పి లో 4,300 సైట్లలోను, విశాఖలో 463 సైట్లలోను 4 జీ సేవలు అమలులోకి వస్తాయి అన్నారు. ప్రస్తుతం సాఫ్ట్ వేర్ అప్గ్రేడ్ చేస్తున్నాము అని స్పష్టం చేశారు. అంత్యోదయ మిష న్ కింద గ్రామాల్లో కనెక్టివిటీ అందజేస్తామని అన్నారు. నాలుగు వేల సైట్లు లో డిసెంబర్ కి 900 సైట్లు పూర్తి చేస్తాము అన్నారు. సోలార్ పవర్ తో కనెక్షన్లు ఇస్తాము అన్నారు. భారత్ నెట్ ఉద్యమి పథకం కింద ఆరు నెలల్లో మూడు లక్షల కనెక్షన్లు ఇచ్చారు అని చెప్పారు. విశాఖలో రెండు వేల కనెక్షన్లు వున్నాయి అని గుర్తు చేశారు.

ఏ పి లో 4 జీ సేవలు 3800 గ్రామాలలో అందుబాటులోకి వస్తాయి అన్నారు. 2026 నాటికి సంస్థ లాభాల బాట లోకి వచ్చేలా ప్రణాళికలు రూపొందించారు అన్నారు. ప్రభుత్వ శాఖలు అన్నీ బీ ఎస్ ఎన్ ఎల్ కనెక్షన్లు వాడేలా మార్కెటింగ్ విభాగాన్ని పటిష్టం చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మీడియా సమావేశంలో సంస్థ విశాఖ జిల్లా జనరల్ మేనేజర్లు పి.పాల్ విలియమ్స్, జీ.ఆడం, మొబైల్స్ విభాగం హెడ్ ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వ్యాపార రంగాలలో విభిన్న ఆలోచనలతో

# ముందుకు సాగాలి

ముందుకు సాగుతారని తెలిపారు. కోనశశిధర్, కార్యదర్శి మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలతో వర్క్‌షాప్ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖా మంత్రి ఆదేశాలు, సూచనలతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ఎంతగానో జరుగుతోందన్నారు. ఎక్కడైనా మహిళలు ఫౌండర్స్ గా ఉన్న చోటు అభివృద్ధి ఉంటుందన్నారు. పారిశ్రామిక రంగంలో ఎన్నో ఛాలెంజెస్ ఉంటాయని, పెట్టుబడులు, సాంకేతికత, శిక్షణ తదితర అంశాలలో సమస్యలను అధిగమించాల్సి ఉంటుందన్నారు. సాంకేతికపరిజ్ఞానంతో వ్యాపారంలో అభివృద్ధి సాధించవచ్చన్నారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎ.పి ఇన్నోవేటివ్ సొసైటి క్రింద ఎన్నో ప్రణాళికలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక వేత్తల కోసం 65వేల చదరపు అడుగుల స్థలం అందుబాటులో ఉందన్నారు. ఎ .పి స్టార్ట్ అప్ పోర్టల్ లో అన్నిఅంశాలు ఉంటాయన్నారు. వ్యాపారంలో రాణించాలంటే మంచి ఆలోచన కలిగి, బిజినెస్ స్కిల్స్, స్పీకింగ్ నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ప్రపంచం ఎంతో వేగంగా కదులుతోందని, కొత్తగా ఆలోచనలు చేసి నూతన విదానాలలో వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. ప్రతి అంశం, విషయంలో వ్యాపార అవకాశాలు ఉంటాయని వాటిని వెతికి పట్టుకుని ముందుకు సాగాలన్నారు. అవకాశాలు పట్టణ, గ్రామీణ తేడాలు ఉండవని అందరికి సమానంగా ఉంటాయన్నారు తదుపరి మంత్రి సమక్షంలో కోన శశిధర్, కార్యదర్శి పలువురు పారిశ్రామిక వేత్తలతో ఎం ఓ యు లను కుదుర్చు కున్నారు. అంతకు ముందు మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

MOU వివరాలు: 1 ఎడ్వంచర్ స్కూల్ ప్రవైట్ లిమిటెడ్
2 ఎన్టెనీ వెంచర్స్ ప్రవేట్ లిమిటెడ్
3 హెడ్ స్టార్ట్ నెట్ వర్క్ ఫౌండేషన్
4 వుయ్ ఫౌండర్ సర్కిల్ ప్రవేట్ లిమిటెడ్
తదితర కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎం ఓ యులు చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లక్ష్మి ముక్కవిల్లి, ప్రెసిడెంట్, ఐటాప్‌బీ సంజీవ్ మల్హోత్రా, సి.ఇ ఓ, నాస్ కామ్ బీ యశోధరా బజోరియా, నీతి ఆయాగ్ మెంబర్ బీ డా.సురేష్ బాతా అడిషనల్ డైరక్టర్, ఎస్.టి.పి.ఐ, విశాఖపట్నంబీ సుధా, డెవెలప్మెంట్ ఇంజనీరు, ఎన్ ఆర్ డి సిబీ పలువురు మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై

# విచారణ వాయిదా

జరగలేదని, ఆ తప్పిదాలకు చంద్రబాబే బాధ్యత వహించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. బ్యాంకు లావాదేవీలపై ఇంకా ఆయన్ను విచారించాల్సి ఉందని చెబుతూ, కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## అద్భుతంగా పాలిస్తే.. వచ్చే ఎన్నికల్లో గెలవాలి

ఏలూరు జిల్లా ముదినేపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. " మొత్తం సీట్లు మీకు వస్తే తెదేపా, జనసేనకు భయపడక్కర్లేదు కదా. ఎన్డీయే కూటమిలో మేము ఉంటే ఏంటి? లేకపోతే మీకు ఏంటి? మీరు అద్భుతంగా పాలిస్తే.. వచ్చే ఎన్నికల్లో గెలవాలి. మీరు భయపడుతున్నారంటే.. మాకు బలం ఉందని ఒప్పుకున్నట్లే. స్థానిక కైకలూరు ఎమ్మెల్యే, ఆయన కొడుకు పోలీస్ స్టేషన్ వేదికగా పంచాయితీలు చేస్తున్నారు. కచ్చితంగా వాళ్ల కొమ్ములు విరగ్గొడతాం. మీకు ఇంకో 5 నెలల సమయమే ఉంది. వైకాపా మద్దతుదారులు మాకు సలహాలు ఇస్తున్నారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఎదుర్కొని నిలబడిన వాడిని.. ఓడిపోయినా హైదరాబాద్‌లోనే ఉన్నా ఎక్కడికీ పారిపోలేదు." అని పవన్ కల్యాణ్ అన్నారు.

వైకాపా భవిష్యత్ తేలుస్తాం

తెదేపా–జనసేన కలిసి కచ్చితంగా వైకాపా భవిష్యత్ తేలుస్తాయని పవన్ కల్యాణ్ అన్నారు. " 2014 ఎన్నికల్లో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడికి అవకాశం ఇవ్వాలని పొత్తులో ఉన్నా. ఒకవేళ భాజపా, తెదేపా అధికారంలోకి రాకుండా ఉంటే జనసేన పరిస్థితి ఏంటో ఊహించుకోండి. వైకాపా నేతలు నాపై దాడి చేయడానికి కార్యాలయం చుట్టూ మోహరించారు. ఆ సమయంలో పారిపోకుండా ఆఫీసులోనే కూర్చున్నా. మేము గెలిచిన తర్వాత మీరు నిలబడి ఉంటారో? లేదో? చూడండి. ధైర్యం ఉంటే మేము గెలిచాక మీరు మీ కార్యాలయాల్లోనే ఉండండి. కైకలూరులో ఒక వంతెన నిర్మించలేకపోయారు. దీని కోసం ఇప్పటికే 80 శాతం నిధులు ఖర్చు చేసేశారు. వైకాపా నేతలు అంచెలంచెలుగా ప్రజల జీవితాలను గుప్పిట్లో పెట్టుకుంటున్నారు." అని పవన్ మండిపడ్డారు.

మద్యం ధరలు తగ్గిస్తాం

వైకాపా రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు. " జనసేన– తెదేపా అధికారంలోకి రాగానే పెంచిన మద్యం ధరలు తగ్గిస్తాం. మద్యం మొత్తం నిషేధిస్తామని అబద్ధపు మాటలు చెప్పను. మహిళలు ముందుకొచ్చి అడిగిన చోట మద్యం నిషేధిస్తాం. సర్పంచ్‌లు మద్య నిషేధం కోరితే అదనపు నిధులిస్తాం." అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

వారసత్వపు రాజకీయాలతో ఇబ్బందేం లేదు

వారసత్వపు రాజకీయాలతో తనకేం ఇబ్బంది లేదని, అదే వారసత్వంతో పంచాయితీలు పెడతామంటే ఒప్పుకోనని పవన్ కల్యాణ్ తెలిపారు. " కులధ్రువీకరణ పత్రం కావాలంటే లంచం. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే.. న్యాయం జరగని పరిస్థితి. పోలీసులను పని చెయ్యనివ్వడం లేదు. ఏ పోలీసులను ఇబ్బంది పెడుతున్నారో... అదే పోలీసులతో మక్కెలు విరగొట్టిస్తాం. కొల్లేరు ప్రజలకు తెదేపా - జనసేన ప్రభుత్వంలో న్యాయం చేస్తాం. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇప్పటివరకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. భవిష్యత్తులో మన ఆస్తుల దస్తావేజులు మన దగ్గర ఉండవు. అవి జగన్ దగ్గర ఉంటాయి. మా ఆస్తి పత్రాలతో మీకేంటి సంబంధం. 10 గ్రామాలకు వైకాపా గ్రామాలని పేర్లు పెడతారట. రాష్ట్రంలో అసలు వైకాపా లేకుండా చేస్తాం. భవిష్యత్తులో అధికారం మారిన రోజున మిమ్మల్ని కొల్లేరు చుట్టూ తిప్పుతాం" అని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భయంతో పనిచేస్తున్నాం.. సీజేఐకి మీడియా సంస్థల లేఖ

46 మంది ఉద్యోగుల ఇళ్లలో దిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి.

దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ.. తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. "దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడంలేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడంలేదు. కానీ, పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని సీజేఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.

## వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్.. ప్రేక్షకులు లేక వెలవెలబోయిన స్టేడియం..

వెలవెలబోతోంది. స్టేడియంలోని కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అక్కడొకరూ అక్కడొకరు మాత్రమే కనిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇలా స్టేడియం ఖాళీగా దర్శనమివ్వడంపై పలురకాలుగా స్పందిస్తున్నారు. ఇది నిజంగా బాధాకరం అంటూ చెప్పుకుంటున్నారు. మరోవైపు ఇంత పెద్ద క్రికెట్ ఉత్సవంలో ప్రారంభ వేడుకలు లేకుండానే పోటీలు మొదలుపెట్టడం గమనార్హం.

# అభివృద్ధిపై ఓపెన్ ఛాలెంజ్ కు సిద్ధం – అవంతి శ్రీనివాస్



మధురవాడ ( విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు మద్దతుగా ప్రజలు నిలిచారని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. జీవిఎంసి జోన్ 2 పరిధి 6వ వార్డు శిల్పారామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవంతి శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ ముందుకు వెళు తోందని, సీఎం వైఎస్ జగన్‌పై ప్రజలకు ఉన్న నమ్మకం మాటల్లో చెప్పలేనిదన్నారు. ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో వాలంటీర్లకు గానీ సచివాలయం సిబ్బందికి గానీ సమాజం లో గౌరవం వచ్చింది అంటే కేవలం అది జగన్ మోహన్ రెడ్డి వల్లనేనని, మీ మీద ఈగ కూడా వాలనివ్వరని అన్నారు. అలాంటి వ్యవస్థ పై ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నారని, వాటన్నిటినీ తిప్పి కొట్టాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా ప్రజల వద్దకు చేరవేసే వారదులు వాలంటీర్లు అని అన్నారు. ఈ నాలుగేళ్లలో మంచి జరిగితేనే ఓటు వేయండి అనే దమ్మున్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కొన్న లక్షల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక భూ ఖబ్జాలు జరిగాయని, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క గజం కూడా కబ్జా గురి కాలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముత్తంశెట్టి శివ నందిష్, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యన్నారాయణ, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, గాదె రోషిరెడ్డి, 5,6,7,8 వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంత్ రావు, బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాస్, పోలిరెడ్డి, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, గుంటుబోయిన సంజీవ్, జగ్గుపిల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కథల పుస్తకం ఆవిష్కరణ




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్ర విశ్వ విద్యాలయం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.వి.డి.ప్రసాద్ రెడ్డిగారు అయ్యగారి సీతారత్నం, తెలుగు ప్రొఫెసర్ రచించిన కూరాకులమడి అనే కథల పుస్తకం ఆవిష్కరించారు.ఈసభలో రిజిస్ట్రార్ ఆచార్యకృష్ణమోహన్ గారు,రెక్టార్ ఆచార్య సమత గారుపాల్గొన్నారు. కూరాకులమడి కథలు వైవిధ్యపూరితమైన, సమకాలీనకౌటింబిక,సాంఘిసమస్యలపట్ల అవగాహన తో ఆసక్తికరంగా విజ్ఞాన దాయకంగా రాసిన కథలసంపుటిగా ఆచార్య జి.వి.జి డి ప్రసాదరెడ్డి పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ఆచార్యకృష్ణమోహన్ ఉత్తరాంధ్ర మహిళల సమస్యలు, సాఫ్ట్ వేర్ వారి జీవితాలకి సంబంధించినవి, నేటి సామాజిక జనజీవితం చిత్రీకరణ, ఉత్తరాంధ్ర మాండలికం, ఉత్తరాంధ్ర జనజీవితం ఈకథలలో తెలుస్తాయని తెలిపారు. రెక్టార్ సమత సాంకేతిక అభివృద్ధి సాధించినప్పటకీ రూపాంతరం చెందిన మహిళలసమస్యలుని చిత్రించి వారి అభివృద్ధిని కాంక్షించిన కథలుగా పేర్కొన్నారు.

ఈసభలో ఆచార్యులు డా.పుల్లారావు, డా.శ్రీనివాస్, డా.మధుసూదన్ డా.త్యాగరాజ డా.ఋూసివెంకట స్వామి, డా.విజయభారతి,డా.రాజమాణిక్యం. డా.ఈశ్వరాంబ, డా.రత్నశేఖర్, డా.యోగవెంకటేశ్వర్లు మొదలగు వారు రచయత సీతారత్నంకి అభినందనలు తెలిపారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి ని ఆచార్య బృందం సన్మానించారు.

# క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## – ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



కంచరపాలెం (విజయభాను న్యూస్): ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ పూర్వ విద్యార్థుల సంఘంతో కలిసి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు, ఇన్‌స్టిట్యూట్ యొక్క కొత్త లోగో ఆవిష్కరణ మరియు లోగో డిజైన్ విజేత ఆర్.అజయ్ కుమార్ ప్రకటన జరిగింది. ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ అలుమ్ని అసోసియేషన్‌తో కలిసి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అక్టోబరు సాయంత్రం 2023-2024 ఫ్రెషర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

ఈ కార్యక్రమానికి విశాఖపట్నంలోని ఎన్‌సిసి గ్రూప్ ప్రధాన కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కల్నల్ అమితాబ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులు పవన్ కార్తీక్, హరాప్ వైస్ ప్రెసిడెంట్బీ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, జె ఈ ఆర్ పీ మరియు స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్‌లో అడ్జంక్ట్ ప్రొఫెసర్ మరియు అకడమిక్ అడ్వైజర్ ఆఫ్ డిఫెన్స్బీ టూర్స్ మరియు ట్రావెల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుండి కె. విజయ్ మోహన్బీ మరియు డాక్టర్ కె.వి. రమణ, ఎఫ్‌సిఐ ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి అతిథులకు ప్రత్యక్షంగా మొక్కల బొకేలను అందజేసి ప్రారంభమైన కార్యక్రమంలో వారు చురుగ్గా పాల్గొన్నారు. డా.కె.వెంకట రమణ సభకు స్వాగతం పలికి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్నల్ అమితాబ్ కుమార్ మాట్లాడుతూ విద్య అనేది జ్ఞానదొంతర కాదు, జీవితానికి వెలుగునిస్తుందని, విద్యార్థులే దేశానికి మార్గదర్శకులని ఉద్ఘాటించారు. గౌరవ అతిథి, హెచ్ఆర్ఎపి వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ పవన్ కార్తీక్ మాట్లాడుతూ హాస్పిటాలిటీ పరిశ్రమలో యువకులు మరియు ప్రతిభావంతులైన వ్యక్తుల కోసం అనేక అవకాశాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు.







టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న విజయ్ మోహన్, దేశ జీడీపీ లో 12.6 శాతం వాటాతో ప్రయాణ మరియు పర్యాటక రంగం గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. డా. ఉజ్వల్ కుమార్ ఘటక్ ఈ కళాశాల నుండి విద్యార్థులు మరియు సాయుధ దళాల నుండి పీ ఆర్ సీ విద్యార్థులకు హాస్పిటాలిటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని సూచించారు.

సత్తివాడ శంకర్, వెంకట నాయుడు మరియు గోవింద్‌లతో సహా పూర్వ విద్యార్థులు ఇన్‌స్టిట్యూట్‌ను 3 సంవత్సరాల డిప్లొమా లెవెల్ ఇన్‌స్టిట్యూట్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించాలని తమ కోరికను వ్యక్తం చేశారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా ప్రస్తుత ఉపాధ్యాయులను సన్మానించారు. అతిథులకు మొమెంటోలు పంపిణీ చేసి, పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు సర్టిఫికెట్లు అందజేశారు. లోగో పోటీ విజేత ఆర్.అజయ్ కుమార్ బహుమతిగా రూ.5,000 చెక్కును అందుకున్నారు. పాల్గొన్న వారందరికీ హాయ్-టీ అందించారు మరియు సాంస్కృతిక కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.మిస్టర్ హిందుజా కృతజ్ఞతలు తెలుపుతూ, జాతీయ గీతాలాపనతో కార్యక్రమన్ని ముగించారు.

# వెలమ గర్జన విజయవంతం చేయండి

- వెలమలను బిసి.ఏలోకి గాని, ఎంబీసీ లోకి గాని మార్చాలి
- వెలమ నేస్తము ఏర్పాటు చేయాలి.
- జిల్లా కేంద్రాలలో సామాజిక భవనాలకు స్థలాలు కేటాయించాలి.
- జనాభా ధామాషా ప్రకారము ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి
- రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగుమన్మధరావు




శ్రీకాకుళం(విజయభాను న్యూస్):: విశాఖ వేదికగా నవంబర్ 26న వెలమల హక్కుల సాధన కోసం "వెలమ గర్జన" నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు పిలుపునిచ్చారు.ఈ మేరకు శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.వెలమ సామాజిక వర్గాన్ని బిసి.డి నుంచి బిసి.ఏ లోకి గాని,ఎంబీసీ లోకి గానీ మార్చాలని డిమాండ్ చేశారు. వెలమ సామాజిక వర్గానికి అన్ని జిల్లాల్లో సామాజిక భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని కోరారు.వెలమ నేస్తం,ఏర్పాటు చేయాలని, వెలమ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని , వెలమలకు జనాభా ధామాషా ప్రకారం రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అదిక సీట్లు కేటాయించాలనే ప్రధాన డిమాండ్లతో నవంబర్ 26వ తేదీన విశాఖపట్నం వేదికగా జరగబోయే "వెలమ గర్జన" కార్యక్రమాన్ని పార్టీలకు,అజెండాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి పెదిరెడ్ల సత్యం,తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జి గొల్లు శ్రీనివాస్, శ్రీకాకుళం ఇంచార్జ్ వి. దుర్గారావు,యలమంచిలి ఇంచార్జి గొర్లి రాము,ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మాకిరెడ్డి సత్యం నారాయణ,స్వామి నాయుడు, ధనుంజయ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# గీతం దూర విద్య కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (సిడిఎల్) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్.ఎ ఇంగ్లీష్ మరియు బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులలో 2023 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడిఎల్ డైరక్టర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కోర్సులలో ప్రవవేశాలకు సంబంధించి ధరఖాస్తు గడువును అక్టోబర్ 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. గృహిణులు, ఉద్యోగస్తులు దూర విద్యా విధానంలో ఈ కోర్సులను అభ్యసించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.

పూర్తి సమాచారం మరియు ఆన్‌లైన్ ధరఖాస్తుల కోసం (cdlgitam.edu) గీతం సిడిఎల్ వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు. విశాఖ నగరానికి చెందిన వారు స్థానిక దొండపర్తిలో గల గీతం సిడిఎల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు. అతి తక్కువ ఫీజుతో నిర్వహిస్తున్న ఈ కోర్సులలో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవసిందిగా ఆయన కోరారు.

# కళాకారులకు అండగా జగన్ ప్రభుత్వం – వంగపండు ఉష




మధురవాడ (విజయభాను న్యూస్) : కళాకారులకు సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని, కళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష అన్నారు. మహా విశాఖ 8 వ వార్డు పరిధి ఎండాడ

లా కాలేజీ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాంస్కృతిక విభాగం చైర్ పర్సన్ గా నియమించడంతో పాటు లైఫ్ అచీవ్మెంట్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల ఆమె ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్క కళాకారులకి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, దీనిని అన్ని జిల్లాల కళాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అలాగే నాటక నంది అవార్డ్స్ ఇవ్వలేదని ప్రతిపక్షాలు ఎన్నో విమర్శలు చేస్తున్నాయని, వారికి బుద్ది చెప్పే విధంగా ప్రభుత్వం నంది అవార్డ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళాకారులను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టారన్నారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. కరోనా సమయంలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో జైలు పాలైన చంద్రబాబు అవినీతికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలంతా గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో సాంస్కృతిక విభాగం జోనల్ ఇంచార్జ్ వంకాయల మారుతీ ప్రసాద్, విశాఖపట్నం జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బయ్యవరపు రాధా, నంది అవార్డుల ఎంపిక కమిటీ న్యాయ నిర్ణేత కురిటి సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించాలి

**అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ కొత్తవలస బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు ను సందర్శించిన అనంతగిరి జడ్పీటిసి దీసరి గంగరాజు**



అనంతగిరి, విజయభాను న్యూస్ : ఈ వైద్య శిబిరాన్ని అనంతగిరి ఎంపిపి శెట్టి.నీలవేణి,జడ్పీటిసి దీసరి.గంగరాజు, సర్పంచ్ కె.సింహాద్రి కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి దీసరి గంగరాజు అనంతగిరి పి.హెచ్.సి వైద్యాధికారిని డాక్టర్ జాహ్నవి గారితో మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన రోగులను సాధారణ రోగులను వైద్యం అందిస్తూ దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి బాధపడుతున్న రోగులను కె.జి.హెచ్ మరియు ఇతర పెద్ద ఆసుపత్రులకు రిఫార్ చేయలని, విన్నకపోతే నెమ్మదిగా నచ్చజెప్పి ఆస్పత్రులకు వెళ్లెలా ప్రయత్నం చేయాలని మెడికల్ కేంపు కౌంటర్లు పరిశీలించి కె.జి.హెచ్ డాక్టర్లను నాణ్యమైన వైద్యం అందించాలని కోరడం జరిగింది అనంతరం ఐసిడిఎస్ శాఖ ఏర్పాటుచేసిన పౌష్టికాహారం అంగన్వాడి స్టాల్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏటిడబ్ల్యూఓ కూడ. వెంకటరమణ ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రి కె.జి.హెచ్ వైద్యులు జగన్నాధం వైద్య బృంధం సిబ్బంది ఉన్నారు ప్రధానో పాధ్యాయుడు కొర్రా.అప్పలస్వామి, మండల ఆర్.ఐ.పట్టాసి. శంకరరావు, ఉపాధ్యాయులు ఎమ్.సుబ్బారావు,కె.రఘు, సి.ఆర్.పి.ౕ క.రామకృష్ణ సచివాలయం సిబ్బంది ప్రధాని.రమేష్ సెక్రటరి బాక.నవీన్,చంద్ర మౌల్లి,కుమారి,మాధురి,అనిల్ ఐసిడిఎస్ సిబ్బంది టీచర్స్ వంతల.సుమిత్ర,పి.సరస్వతి కె.లక్ష్మి,కాంతమ్మ, చిలకమ్మ,తులసి తదితరులు పాల్గొన్నారు



# విజయభాను సంపాదకీయం

## భావస్వేచ్ఛకు బేడీలు


ఆన్‌లైన్ న్యూస్‌పోర్టల్ 'న్యూస్‌క్లిక్' మీద ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామునే దాడి చేశారు. ఢిల్లీ, దాని పొరుగు ప్రాంతాల్లో ఆ పోర్టల్‌లో పనిచేస్తున్న పాత్రికేయులు, సిబ్బంది ఇళ్ళలో సోదాలు జరిగాయి. వారినుంచి ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు ఇత్యాది ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. అనేకమంది పాత్రికేయులను కస్టడీలోకి తీసుకోవడంతో పాటు, పోర్టల్ సంపాదకుడు ప్రబీర్ పురకాయస్థ, సీనియర్ జర్నలిస్టు పరంజొయ్ గుహ ఠాకుర్తా తదితరులను ఉదయంనుంచి సాయంత్రం వరకూ పోలీసులు ప్రశ్నించారు. ఈ పోర్టల్ ద్వారా తమ అభిప్రాయాలను ప్రకటించే చరిత్రకారులు, సామాజిక కార్యకర్తలు, వ్యాఖ్యాతల ఇళ్ళలో కూడా సోదాలు జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ పాత్రికేయ సంఘాలు ఈ దాడులను ఖండించాయి. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా నిరసన చేపట్టి, సంఘటిత పోరాటానికి పిలుపునిచ్చింది. ఇప్పటికే ఢిల్లీ హైకోర్టుకు ఈ మీడియా సంస్థ తమ ఆదాయవ్యయాలు, నిధుల సమీకరణ వివరాలు సమర్పించిన నేపథ్యంలో, మళ్ళీ ఇలా విరుచుకుపడటం మిగతా మీడియా సంస్థలను భయపెట్టడానికేనని పాత్రికేయులు విమర్శిస్తున్నారు.

ఊపా కేసుకు తోడు ఈ మధ్యనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దాడులు చేసి, ఈ సంస్థ విదేశీవిరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) నిబంధనలను అతిక్రమించి, విదేశాలనుంచి డబ్బు సేకరించిందని కేసు పెట్టిన నేపథ్యంలో, ఈ సోదాలు జరిగినట్టు చెబుతున్నారు. కనీసం ఎఫ్ఐఆర్‌లో ఏముందో కూడా తమకు తెలియచేయడం లేదని న్యూస్‌క్లిక్ పాత్రికేయులు వాపోతూంటే, ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం తమకు లేదని సమాచార, ప్రసార మంత్రి అనురాగ్ ఠాకూర్ అంటున్నారు. నెవిల్లే రాయ్ సింఘమ్ అనే ఒక అమెరికన్ మిలియనీర్, చైనా అధికారిక మీడియాతో కలిసి పనిచేస్తూ, వివిధ అంశాలపై చైనా అభిప్రాయాలను ఇతర దేశాల్లో ప్రచారం చేసేందుకు సహకరిస్తుంటారని, ఆయన పోషిస్తున్న నెట్‌వర్క్‌లో న్యూస్‌క్లిక్ ఉన్నదని న్యూయార్క్ టైమ్స్‌లో ఆగస్టు 5న ప్రచురితమైన కథనాన్ని బీజేపీ నాయకులు ప్రచారంలో పెడుతున్న విషయం తెలిసిందే. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే లోక్‌సభలో ఈ కథనాన్ని చూపిస్తూ, 'భారత వ్యతిరేక వాతావరణం' సృష్టించడానికి చైనానుంచి ఈ పోర్టల్‌కు, రాహుల్‌గాంధీకీ డబ్బు ముడుతోందని ఆరోపించారు కూడా. ఈ కథనం ఆధారంగానే ఇప్పుడు న్యూస్‌క్లిక్ కథంతా కదులుతోందని కొందరు అంటారు.

తమనుంచి స్వాధీనం చేసుకొనే సమయానికి ల్యాప్‌టాప్‌లలో ఎంత సమాచారం ఉన్నదో తెలియచెప్పే 'హ్యాష్ వాల్యూ'ని రికార్డు చేయకుండానే ఢిల్లీ పోలీసులు వాటిని పట్టుకుపోవడంతో, భవిష్యత్తులో తమకు వ్యతిరేకంగా చాలా కుట్రపూరిత ఆధారాలు వాటిలో నిక్షిప్తమయ్యే ప్రమాదం ఉన్నదని పాత్రికేయులు ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీ స్పెషల్ సెల్‌లో న్యూస్‌క్లిక్ సీనియర్ పాత్రికేయులను గంటలపాటు లోతుగా ప్రశ్నించిన అంశాలు కూడా అనుమానాలు రేకెత్తించేవే. షాహీన్ బాగ్ ప్రతిఘటన, మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం సాగిన రైతు ఉద్యమం, కరోనా సంక్షోభం వంటి అంశాలపై వీరంతా వార్తలు, వ్యాఖ్యలు రాశారా, వ్యాఖ్యానాలు చేశారా అన్నది ఆ ప్రశ్నల సారాంశం. ఈ అంశాల్లో మోదీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఈ పోర్టల్‌ద్వారా పాత్రికేయులు, మేధావులు విమర్శించిన విషయం రహస్యమేమీ కాదు. దీనికితోడు, అదానీ సంస్థ అక్రమలావాదేవీలపై, మోదీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలమీద ఠాకుర్తా వంటివారు ఘాటైన పరిశోధనాత్మక కథనాలు అనేకం రాశారు కూడా. 'ప్రభుత్వానికి, దేశానికి' ఇలా వ్యతిరేకంగా రాస్తున్నందుకు మీకు ఎక్కువమొత్తం ముడుతోందా? అని కూడా పోలీసులు న్యూస్‌క్లిక్ పాత్రికేయులను ప్రశ్నించారట. ప్రస్తుత పాలకుల భావజాలంతోనూ, విధానాలతోనూ ఏకీభావం ప్రకటించని ప్రజాసంఘాలైనా మీడియా సంస్థలైనా ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో తెలిసిందే. ది క్వింట్, దైనిక్ భాస్కర్, ది వైర్, చివరకు బీబీసీ వంటివి కూడా సోదాలు, దాడులకు గురికావాల్సివస్తున్న తరుణంలో, పత్రికాస్వేచ్ఛలో మనదేశం 161వస్థానంలో ఉండటంలో ఆశ్చర్యమేమీ లేదు. ప్రజల్లో విశ్వాసం, గౌరవం ఉన్న పాత్రికేయులను, మేధావులను దేశవ్యతిరేక శక్తులుగా, విదేశీ ఏజెంట్లుగా చిత్రీకరించి వారి ఆలోచనలకు, వ్యాఖ్యలకు సమాజంలో ఏ మాత్రం విలువలేకుండా చేయాలన్న ప్రయత్నం విశేషంగా సాగుతోంది.

# గృహ సారుదులే పార్టీకి వెన్నుముక

## - ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు గృహ సారుదులే కీలకమని ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో విశాఖ తూర్పు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహసారుదుల పాత్రపై తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కోల గురువులు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. వెంకటేశ్వర్రావు, 10 నుండి 13 వరకు వార్డు కార్పొరేటర్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు గృహసారుదులే కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకొని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.

అందరూ సమిష్టిగా కృషి చేస్తే విజయం మనదేనని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందరూ సాయి శక్తులుగా కృషి చేయాలని ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి కొన్ని కుటుంబాలకు గృహసాదరులను నియమించి వారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని తెలిపారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు పడుతున్న సమస్యలను పరిష్కరించాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పడుతున్న సమస్యలపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు గంటా నూకరాజు మాట్లాడుతూ. వైసిపీ అధికారంలోకి వస్తే సిపీఎస్ రద్దు చేస్తామని మాయమాటలు చెప్పి వై సి పి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా సీపీఎస్ పై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అదేవిదంగా ఇంతవరకు ఒక్క డిఎస్సి కూడా తీయకపోవడం పాఠశాలలపై, పాఠశాలలను నడిపే గురువులపై ఎంత గౌరవం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉందో అర్థం అవుతుందని అన్నారు. జూన్ నెలలో ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని, బదిలీ అయిన ఉపాధ్యాయులు నేటికి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి జీతాలు ఇవ్వలేదని ఇదెక్కడి ప్రజా ప్రభుత్వమని ప్రశ్నించారు. ఇంతవరకు జీతాలు ఇవ్వకపోతే కుటుంబ పోషణ ఎట్లా సాగుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయులువి కూడా సామాన్య జీవితాలే కదాఅని అన్నారు. సీపీఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాటమార్చి ఇప్పుడు జిపిఎస్ ఇస్తామని చెబుతున్నారని అన్నారు. గురువులతో ఎందుకు ఈ నాటకాలు అని అన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం అవలంభించని ద్వంద్వ వైఖరి వై సి పి సర్కార్ అవలంబిస్తుందని ఎద్దేవా చేసారు. ఓపిఎస్ అమలులో ఉండేటప్పుడు ఉద్యోగస్తులకు ఎన్నో రకాలుగా లబ్ది చేకూరేదని అన్నారు. సీపీఎస్ తో నష్టపోతున్నామని చెప్పి పాత పద్దతినే అమలు చేయమని అడిగితే తెలివిగా రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ ను



తెరమీదకు తెచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగస్తులను మోసం చేయడానికే జిపిఎస్ తెరమీదకు తీసుకొని వచ్చారని ప్రస్తుతం పాఠశాలలో ఎఫ్ఏ-2 పరీక్షలు జరుగుతున్నాయని, గతంలో విద్యాశాఖ నుండి ప్రశ్న పత్రాలు వచ్చేవని కానీ నేడు లేవు నల్లబోర్డు పై ఉపాధ్యాయులు ప్రశ్నలు రాయాలని వాటిని విద్యార్డులు ఎక్కించుకొని పరీక్షలు రాయాలని విద్యాశాఖ నుండి ఆదేశాలు రావడం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్న పత్రాలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని గంటా నూకరాజు ప్రశ్నించారు. దీనివలన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమయం వృధా అవుతుందని, విద్యాశాఖ ప్రశ్న పత్రాలు విషయంలో పునరాలోచన చేయాలని గంటా నూకరాజు కోరారు.

# కవి సమయం

## మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - బోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

సప్తమి ఉ.9.14
ఆరుద్ర రా. 12.34, వ.ఉ. 8.09ల 9.50

శుక్రవారం
06-10 -2023

a **మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. d **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదు ర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. i **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. j **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. k **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. L **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.


## శని ప్రభావాన్ని తొలగించే శివుడు


సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



# ఘనంగా ఎంపీ వైద్యలింగం పుట్టినరోజు వేడుకలు






యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, పుదుచ్చేరి పిసిసి అధ్యక్షులు వీ వైధిలింగం 74 వ పుట్టినరోజు వేడుకలను యానాం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మల్లాడి సత్తిబాబు,ఆర్ధాన్ని దినేష్ ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెర్రి రోడ్డు లో గల మల్లాడి సత్తిబాబు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అభిమానుల సమక్షంలో భారీ కేక్ ని కట్ చేశారు అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కి మోటార్ బైక్ ర్యాలీగా వెళ్లి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్ లు పంచారు.

ఈ సందర్భంగా సత్తిబాబు, దినేష్, బీరాస్వామి లు మాట్లాడారు యానం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర పోషించిందని కోట్లాది రూపాయల నిధులతో అనేక కట్టడాలు, ఉపాధి, సంక్షేమానికి పెద్దపెట్టవేసిందన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది అన్నారు అనంతరం చిన్న సెంటర్, పిల్లరాయ స్టేట్,స్టేట్ బ్యాంక్ మీదుగా చింత వారి వీధి మీదుగా స్థానిక ప్రభుత్వ అసుపత్రి కి చేరుకుని అక్కడ ఉన్న వందలాది మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం పరిపాలనాధికారి కార్యాలయం రోడ్డు నుండి ర్యాలీ పెర్రిరోడు లో ఉన్న పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుంది ఈ కార్యక్రమంలో మల్లాడి బీరాస్వామి, దున్న చక్రవర్తి, లంకె నాగూర్, లంకె అంజయ్య, లంకే శ్రీను, వేపాటి వెంకటేశ్వర్లు, లంకే జాన్, కే ఎస్ ఆర్ చౌదరి, లంక బంగారం తదితరులు పాల్గొన్నారు వందలాది మంది యువకులు నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



# సైకో సీఎం జగన్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే అవినీతిలో సిద్ధహస్తులు
- కాకినాడ టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పావని



కాకినాడ, అక్టోబర్ 5: రాష్ట్రంలో సైకో సీఎం జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అతన్ని త్వరలోనే ఇంటికి పంపించే రోజులు ఉన్నాయని అలాగే కాకినాడ సిటీ ఎమ్మెల్యే అవినీతి చేయడంలో సిద్ధస్తుడయ్యాడంటూ కాకినాడ టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని పేర్కొన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో తమ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలందరికీ సుపరిపాలన అందుతుందని ఆమె చెప్పారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పావని విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.


ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ 45 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబును జైల్లో పెట్టారని వైకాపా శ్రేణులు శునకానందం పొందుతున్నారన్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టలేదని అభివృద్ధి మాత్రమే జైల్లో బంధించారంటూ చెప్పుకొచ్చారు. కాకినాడ నగరంలో ఎమ్మెల్యే అవినీతిలో బాగా ఆరితేరిపోయారని అతనిని కూడా ఇంటికి పంపించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే తమ పార్టీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు భార్య భువనేశ్వరిపైన అసెంబ్లీలోనూ, కాకినాడ సభలో పవన్ను వ్యక్తిగతంగాను విమర్శించారని చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు సభ్య సమాజం సిగ్గుపడేలా వాళ్ల వ్యాఖ్యలు, వ్యవహార శైలి ఉంటుందన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి చెప్పుకోలేని స్థితిలో సీఎం జగన్, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. భువనేశ్వరిపై రోజా అనవసర వ్యాఖ్యలు చేసినా సీఎం జగన్ అదుపులో పెట్టుకోకపోవడం ఆయన వైఫల్యమేనన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి లేని స్థితికి సీఎం జగన్ తీసుకొచ్చారన్నారు.

చంద్రబాబును జైల్లో పెట్టారని ఆయన న్యాయ వ్యవస్థపై న్యాయ పోరాటం చేసి ఏ అవినీతికి పాల్పడకుండా బయటకు వస్తారని చెప్పారు. జగన్ తిరిగి జైలుకెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రం నుంచి వైసీపీని వదిలించుకుంటే రానున్న కాలంలో రాష్ట్ర భవిష్యత్తు ఎంతో బాగుంటుందని పావని చెప్పారు. 12 వేల రూపాయలు జీతం తీసుకుని చాలీచాలని ఆదాయంతో బతుకుతుంటే వారికి ప్రభుత్వ పథకాలు రద్దు చేయడం పట్ల పావని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే గెలిచిన మూడేళ్లకే అతని అవినీతి పెచ్చు మీరడంతో నగర ప్రజలు ఎప్పుడు వదిలించుకుందామని నగర ప్రజలు ఎదురుచూస్తు న్నారన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు మాత్రమే వచ్చి అతను హడావుడి చేస్తారని చెప్పారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వల్ల అవినీతి, అక్రమాలు నగరంలో బాగా పెరిగిపోయాయి పావని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ మహిళా నేతలు చల్లా పార్వతి, గండేపల్లి దేవి, పాలిక సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

## రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, (గార మండలం), అక్టోబర్ 05: వాడడ పంచాయతీ లో జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట నిర్వహించిన వైద్య శిబిరాన్ని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు సందర్శించారు. ఇక్కడి రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా గ్రామాలలో ఉండే ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తోంది. విద్య వైద్య రంగాలకు సంబంధించి నిధుల కేటాయింపు కూడా అత్యధికంగానే ఉంది. ముఖ్యంగా విద్య పేరిట మిగిలిన రాష్ట్రాల కన్నా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్న సర్కారు మనది. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు అన్నీ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి ఇచ్చేవిధంగా ఉన్నాయి. అలానే వైద్యానికి సంబంధించి కూడా ఇవాళ విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు కృషి చేశాం. అలానే ఇంటింటికీ తిరిగి



ఆరోగ్య సర్వే చేయిస్తున్నాం. అలానే మందులు పంపిణీ చేస్తున్నాం. ఇంటి వద్దే ఆరోగ్య పరీక్షలు సైతం చేయిస్తున్నాం. వీటన్నింటినీ గుర్తించి సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, వైద్యులు శెట్టి పద్మావతి, అర్ మనోజ్, సర్పంచ్ సుంకాన సురేష్, తేజ, ఎంఎల్బి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# 90 గ్రామాల్లో మూడో దశ రీ సర్వే పనులు

## - జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా

జిల్లాలో చేపట్టిన మూడో దశ రీ సర్వే పనులను ప్రణాళికాయుతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించిన రీ సర్వే పనుల పురోగతిని జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఏ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా జిల్లాలో మూడో దశ కింద 90 గ్రామాల్లో రీ సర్వే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు ప్రణాళికబద్ధంగా పనిచేసి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్



వంటి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సర్వే పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడీ సర్వే బి.లక్ష్మీనారాయణ, ఇతర సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్లో నమోదు ప్రక్రియను పూర్తిచేయాలి

- ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణపై ఈఆర్‌వోలకు కలెక్టర్ ఆదేశాలు
- ఈ నెల 27న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నట్లు వెల్లడి




కాకినాడ (విజయభాను న్యూస్) : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024లో భాగంగా ఈ నెల 27న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్న నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన ఓటర్ల సర్వే ప్రక్రియలో పరిష్కరించిన అంశాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కృతికా శుక్లా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఈఆర్‌వోలు)ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ఎస్ఎస్ఆర్-2024 రూపకల్పన ప్రక్రియకు సంబంధించిన పురోగతిపై కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి ఈఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ, ఫాం 6, 7, 8లకు సంబంధించిన అభ్యంతరాలపై పరిష్కారాలు, ఓటరు-జనాభా నిష్పత్తి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిశీలన, పరిష్కారం తదితరాలపై ఏడు నియోజకవర్గాల ఈఆర్వోలతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27న ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 2024, జనవరి 5న జిల్లా ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. ముసాయిదా జాబితా ప్రదర్శన అనంతరం క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషిచేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు ఎన్‌వీవీ సత్యనారాయణ, జె.సీతారామారావు, కాకినాడ మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, కుడా వీసీ కె.సుబ్బారావు, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వి కక్ష సాధింపు చర్యలు:

## మాజీ మంత్రి కోండ్రు

*రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అక్రమ కేసు*





రాజాం : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు నిరసనగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక రిలే నిరాహారదీక్షను కార్యక్రమం మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు.చంద్రబాబు పై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు నిరసనగా “బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం” కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ

ఆర్థిక నేరస్తుడైన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలిస్తుండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని దుయ్యబట్టారు. సైకో ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా ప్రజల్లో ఓటమి తప్పదని భావించి కక్ష సాధింపు చర్యలు చేపట్టి చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు.

భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెదేపా అధికారంలోకి వచ్చి వైసీపీ నియంతకు తగినబుద్ధి చెబుతామని కోండ్రు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 40 ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఐటీఐ.పాలిటెక్నిక్ కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి ఇన్స్టిట్యూట్లు ఏర్పాటు చేసి.వీటి ద్వారా 2300 పైగా జాబ్ మేళాలు నిర్వహించి 85 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసు నమోదు చేయించడం సిగ్గుచేటు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగితే.ప్రభుత్వం ఇచ్చిన సొమ్మంతా దుర్వినియోగమైతే.ఈ ప్రాజెక్టు శిక్షణా కేంద్రాలను సందర్శించవచ్చని కోండ్రు వైసీపీ సర్కారుకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకులు కొళ్ళ అప్పలనాయుడు.గురవాన నారాయణ రావు.కిమిడి అశోక్ కుమార్.పిన్నింటి మోహన్ రావు.గట్టి రఘు.ఎస్ రమేష్ కుమార్. కె తిరుపతి రావు.జరజాన నీలయ్య.హరి.రౌతు వెంకటరమణ. మీసాల బలరాం.ఎస్ గౌరినాయుడు.సూర్యనారాయణ.బత్తిన శాంతమ్మ. గోవింద.కె ప్రవీణ్ కుమార్.ఆలుబెల్లి సూర్యనారా యణ. రాంగోపాలం. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాదాత పిఠాపురం రాజా జయంతి



కాకినాడ, అక్టోబర్ 5: రావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహుదూర్ (పిఠాపురం రాజా) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఉన్న పిఠాపురం రాజా విగ్రహానికి 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ పూలమాల వేసిన నివాళు లర్పించారు. అనంతరం పిఆర్ కళాశాలకు వెళ్లి అక్కడ రాజా చిత్రపటానికి పూలమాలలు వేశారు. కళాశాలలో అందుతున్న విద్యా సేవలను ప్రిన్సిపాల్ కృష్ణారావు వద్ద తెలుసుకున్నారు. కళాశాలలో పిఠాపురం రాజా విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని దీనికి పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలను అందిస్తామని గణేష్ చెప్పారు. జిల్లాలో కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్తులను రాజా వారు అందించి విద్యాదాతగా నిలిచారన్నారు. ఎమ్మెస్ఎన్ చార్టీస్ ఆస్తులు మాదిరిగానే పిఆర్ కళాశాల ఆస్తులు కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటిని కాపాడుకోవాలని మాకిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎవిడి మెంటారావు, విశ్రాంత తహశీల్దార్ కొరుప్రోలు గౌరీ నాయుడు, 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, రావు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరికి కొత్త కలెక్టరేట్ నుంచి పాలన

## జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్


శ్రీకాకుళం, అక్టోబర్ 5: నూతన కలెక్టరేట్ (ఇంటిగ్రేటేడ్ కాంప్లెక్స్) లో వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి పాలనా వ్యవహారాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. గురువారం ఉదయం ఆయన ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులతో కలసి కొత్త కలెక్టరేట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ నిర్మాణం తుది దశలో ఉందని, సివిల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. గత నెలలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ స్వయంగా పర్యటించారని, అలాగే జిల్లా మంత్రుల చొరవతో దాదాపు రూ.7.5కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లింపులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి ఎస్ఈ పర్యవేక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్టు సంస్థ ఈ డిసెంబరు నాటికి కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను తుది రూపునకు తెస్తామని హామి ఇచ్చిందని, డిసెంబర్ నాటికి గ్రౌండ్‌ఫ్లోర్, ఫిబ్రవరి నాటికి మొత్తం భవనం అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారని అన్నారు. ఏడెనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన పాత కలెక్టరేట్ స్థానే ఇప్పుడు జిల్లాల పునర్విభజన తర్వాత కొత్త జిల్లాగా అవతరించిన శ్రీకాకుళం జిల్లాలో అన్ని శాఖలు ఒకే చోటకు వచ్చినట్లవుతుందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేసారు.

### ప్రతీవారం సమీక్షిస్తా :


అంతకు ముందు కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని పలు బ్లాకులను సందర్శించారు. ఇకపై ప్రతీ వారం పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. పనులు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగంగా జరపాలని కాంట్రాక్టు సంస్థకు చెప్పారు. సెంట్రలైజ్‌డ్ ఏసీ, మరుగుదొడ్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాల గురించి పలు సూచనలు చేసారు. ఆయా డిపార్ట్‌మెంట్లకు వేర్వేరు కరెంటు మీటర్లను అమర్చాలని సూచించారు. నాగావళి నదికి కలెక్టరేట్‌కు మధ్యలో కాంక్రీటు ఫ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రధాన పోర్టికోకు రహదారి అనుసంధానం పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ముందు భాగంలో ల్యాండ్ స్కేపింగ్ చేసి, వంద మీటర్ల ఎత్తయిన పోల్ ఏర్పాటు చేసి, జాతీయ జెండా ఎగిరేలా తీర్చిదిద్దాలని సూచించారు. కలెక్టరేట్ లోపలి గోడలపై జిల్లా గొప్పదనాన్ని తెలిపేలా పెయింటింగ్స్ వేయించాలన్నారు. ఖచ్చితమైన నెట్ వర్క్ వ్యవస్థతో 200 మందికి సరిపడేలా పెద్ద సమావేశ మందిర నిర్మాణం రానున్న రెండు నెలల్లోపే పూర్తి చేయాలని స్పష్టం చేసారు.

# మధుమేహానికో కోత

## ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ చికిత్సలు







అసలే ఊబకాయం. ఆపై మధుమేహం. రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. బరువు తగ్గితే రెండింటినీ అదుపు చేసుకోవచ్చు. ఇందుకు ఆహార, వ్యాయామ నియమాలు కీలకమన్నది నిజమే గానీ నూటికి పది మందికే ఇవి ఉపయోగపడుతున్నాయి. మిగతావారి సంగతేంటి? ఇలాంటివారి కోసమే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పుట్టుకొచ్చాయి. ఇవీ అందరికీ చేయటం కుదరదు. చాలామంది శస్త్రచికిత్సల మాట వినగానే బెంబేలెత్తి పోతుంటారు కూడా. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ పద్ధతులు సరికొత్త ఆశలు రేపుతున్నాయి.

ఊబకాయం పెద్ద సమస్య. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహం మరింత తీవ్రమవుతుంది కూడా. రోజురోజుకీ వీటి బారినపడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య గణన ప్రకారం.. తెలంగాణలో 41.7% మంది మగవారు, 40.2% మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయం గలవారే. ఆంధ్రప్రదేశ్‌లోనైతే 44.4% మంది మగవారు, 37.7% మంది మహిళలు వీటితో సతమతమవుతున్నారు. అంతేకాదు.. పెద్దవారిలో సుమారు 20% మంది మధుమేహంతోనూ బాధపడుతున్నారు. ఊబకాయానికీ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుండటం.. ఇవి రెండూ గలవారికి గుండెజబ్బులు, కాలేయానికి, క్లోమానికి కొవ్వు పట్టటం, అవయవాల చుట్టూ కొవ్వు పేరుకోవటం, కీళ్లు అరగటం, స్తంభన లోపం వంటి సమస్యల ముప్పు పెరుగుతుండటం వల్ల బరువు తగ్గించుకోవటం తక్షణ ప్రాధాన్యంగా మారిపోయింది. కనీసం 10% బరువు తగ్గినా సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చు. ఇందుకు నిన్న మొన్నటి వరకు జీవనశైలి మార్పులు తప్ప మరో మార్గం కనిపించేది కాదు. వీటితో ఫలితం కనిపించకపోతే ఇక అంతే అనుకునేవారు. బరువును తగ్గించే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావటంతో కొత్త ఆశలు చిగురించాయి. అయితే శస్త్రచికిత్సలు చాలామందికి అనువైనవి కాకపోవటం, వీటిని చేయించుకోవటానికి భయపడటం పెద్ద అవరోధంగా మారింది. ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసే చికిత్సలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ఉద్దేశం- పొట్ట మీద ఎలాంటి కోత పెట్టకుండానే లోపల్నుంచే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించటం, పేగుల పనితీరును మార్చటం.

### రెండు పద్ధతులు..

బేరియాట్రిక్ ఎండోస్కోపీ పద్ధతులను జీర్ణాశయానికే పరిమితమయ్యేవి, పేగుల పనితీరును మార్చేవి.. ఇలా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. జీర్ణాశయానికి చేసే చికిత్సలు బరువు తగ్గటానికి.. చిన్నపేగుల్లో చేసే చికిత్సలు మధుమేహం అదుపులోకి రావటానికి తోడ్పడతాయి.

### 1. జీర్ణాశయ చికిత్సలు

తిండి తగ్గితే బరువు తగ్గుతుంది. ఇది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినా తిండి తగ్గించుకోలేకపోతే? జిహ్వా చాపల్యాన్ని ఆపుకోలేకపోతే? ఇలాంటివారి కోసం పురుడు పోసుకున్నవే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించే చికిత్సలు.

బుడగ అమర్చటం (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్) జీర్ణాశయంలో బెలూన్‌ను ప్రవేశపెట్టి, తిండిని తగ్గించేలా చేయటం దీని ప్రత్యేకత. బెలూన్లలో ఓర్బెరా, ఓబలాన్, ట్రాన్స్‌పైలోరిక్ వంటి రకాలున్నాయి. బెలూన్‌ను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు తీయాలి? అనే దాన్ని బట్టి ఎవరికేది ఉపయోగపడుతుందన్నది నిర్ణయిస్తారు. అవసరమైతే రెండు, మూడు బెలూన్లు ప్రవేశపెట్టొచ్చు. ఓర్బెరా బెలూన్‌ను లోపలికి పంపించాక, దాన్ని చేరుకొని సెలైన్ ద్రావణంతో నింపుతారు. ఓబలాన్ బెలూన్ మాత్రలా ఉంటుంది. దీనికి ఒకవైపున సన్నటి గొట్టం ఉంటుంది. ముందు గొట్టాన్ని పట్టుకొని మాత్రను మింగిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో చూస్తూ జీర్ణాశయంలో అవసరమైన చోట కుదురుకునేలా చేస్తారు. ఇది స్థిరపడ్డాక గొట్టం ద్వారా బెలూన్‌లోకి గాలిని నింపుతారు. అవసరమైతే ప్రతి నాలుగు వారాలకు ఒకటి చొప్పున ఇలాంటి బెలూన్లను మూడు వరకు అమరుస్తారు. ట్రాన్స్‌పైలోరిక్ బెలూన్ అయితే కొద్దిగా మత్తుమందు ఇచ్చి అమర్చాల్సి ఉంటుంది. ఇందులో పెద్ద బెలూన్‌కు మరో చిన్న బెలూన్ అనుసంధానంగా ఉంటుంది. ఎండోస్కోప్ ద్వారా దీన్ని లోపలికి పంపించి, సెలైన్ ద్రావణంతో నింపుతారు. పెద్ద బెలూన్ జీర్ణాశయంలోనే ఉంటుంది. చిన్న బెలూన్ అక్కడే ఉండొచ్చు లేదూ చిన్నపేగులోకి జారిపోవచ్చు. ఈ ప్రక్రియ 15-30 నిమిషాల్లోనే పూర్తవుతుంది. కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్లిపోవచ్చు. పద్ధతి ఏదైనా బెలూన్ చేసే పని ఒక్కటే. జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గించటం. దీంతో కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. తిండి తక్కువగా తినటం వల్ల బరువు తగ్గుతుంది. గ్లూకోజూ అదుపులోకి వస్తుంది.

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 30-40 గలవారికి, జీవనశైలి మార్పులను కచ్చితంగా పాటించటానికి అంగీకరించినవారికి బెలూన్ చికిత్స చేస్తారు. ఇంతకుముందు జీర్ణాశయ, అన్నవాహిక సర్జరీలేవీ చేయించుకొని ఉండకూడదు కూడా. సాధారణంగా బెలూన్‌ను ఏడాది దాటాక తీస్తారు.

### లోపల్నుంచి కుట్టటం (స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ)

జీర్ణాశయాన్ని కత్తిరించకుండా లోపల్నుంచే కుట్లు వేసి, సైజు తగ్గించటం దీనిలోని కీలకాంశం. ముందుగా స్వల్పంగా మత్తుమందు ఇచ్చి, నోటి ద్వారా ఎండోస్కోపీని జీర్ణాశయంలోకి పంపిస్తారు. తర్వాత ఒంపు తిరిగి ఉండే జీర్ణాశయం వైపున లోపల్నుంచే అధునాతన పరికరంతో కుట్లు వేస్తారు. దీంతో జీర్ణాశయం గొట్టం మాదిరిగా, అరటిపండు ఆకారంలోకి మారుతుంది. జీర్ణాశయం సైజు సుమారు 70-80% వరకు తగ్గిపోతుంది. అందువల్ల కొంచెం తినగానే కడుపు నిండుతుంది. జీర్ణాశయం కేలరీలు గ్రహించుకోవటమూ తగ్గుతుంది. ఆహారం ఎక్కువసేపు అక్కడే ఉండటం వల్ల చాలాసేపు ఆకలి వేయకుండానూ ఉంటుంది. ఇవన్నీ బరువు, గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి.

బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారు, సర్జరీ ఇష్టం లేనివారు దీన్ని చేయించుకోవచ్చు. 18 ఏళ్లు పైబడి, బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండేవారికే దీన్ని చేస్తారు. బెలూన్‌తో పోలిస్తే ఇది దీర్ఘకాలం.. 4-5 ఏళ్ల వరకు బరువు అదుపులో ఉండేలా చేస్తుంది. కుట్లు జీవితాంతం ఉన్నా ఏమీ కాదు. దుష్ప్రభావాలేవీ ఉండవు. జీర్ణాశయం స్వభావం, పనితీరు ఏమీ మారదు. పోషకాల లేమి తలెత్తదు.

### 2. చిన్నపేగు చికిత్సలు

ఇవి ప్రధానంగా మధుమేహం కోసం ఉద్దేశించినవి. మనం తిన్న ఆహారం జీర్ణమై, అందులోని పోషకాలు ఒంట బట్టటానికి చిన్నపేగు కీలకం. గ్లూకోజు స్థాయులను తగ్గించే జీఎల్‌పీ-1 వంటి హార్మోన్లు ఇందులోనే ఉత్పత్తి అవుతుంటాయి. నిజానికి చిన్నపేగు మొత్తం ఒకటే అయినా పోషకాలను గ్రహించుకోవటంలో ఒకో భాగం ఒకోలా ఉపయోగపడుతుంది. దీన్ని డియోడినం (తొలిభాగం), జెజునం (మధ్యభాగం), ఇలియం (చివరిభాగం) అని మూడు భాగాలుగా విభజించుకోవచ్చు. ఇవి జీవక్రియల్లో వేర్వేరు పనులను నిర్వర్తిసుంటాయి. అందుకే మధుమేహ నియంత్రణలో ఇప్పుడు చిన్నపేగు మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. మున్ముందు మధుమేహ చికిత్సలో ఇలాంటి శస్త్రచికిత్స పద్ధతులే ప్రధానం కానున్నాయి.

### పేగులో గొట్టం (డియోడినల్-జెజునల్ బైపాస్ లైనర్)

దీన్ని డియోడినల్ స్లీవ్ అనీ అంటారు. తిన్న ఆహారాన్ని చిన్నపేగు తొలిభాగం, మధ్యభాగం మొదట్లో జీర్ణం కాకుండా చేయటం దీని ఉద్దేశం. ఎండోస్కోప్ ద్వారా మృదువైన, పలుచటి పొరతో కూడిన గొట్టంలాంటి పరికరాన్ని (ఎండోబ్యారియర్) చిన్నపేగు మొదట్లో అమర్చటం ఇందులోని కీలకాంశం. పరికరం సుమారు 60 సెంటీమీటర్ల పొడవుంటుంది. కిరీటంలా ఉండే దీని తలభాగాన్ని జీర్ణాశయం అడుగున బిగించి, కింది భాగాన్ని చిన్నపేగులో జెజునం మధ్యలోకి జారవిడుస్తారు. తర్వాత రంగు ద్రవాన్ని లోపలికి పంపించి పరికరం సరిగా కుదురుకుందో లేదో చూస్తారు. ఎండోబ్యారియర్ మూలంగా జీర్ణాశయంలో ముద్దగా మారిన ఆహారం డియోడినం, జెజునం తొలిభాగంలో జీర్ణం కాకుండానే కిందికి వెళ్లిపోతుంది. ఫలితంగా పేగులు పోషకాలు గ్రహించుకోవటం తగ్గుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే జీఎల్‌పీ-1 హార్మోన్ స్థాయులు పెరగటానికీ ఇది తోడ్పడుతుంది. ఇలా రక్తంలో గ్లూకోజు స్థాయులు తగ్గేలా చేస్తుంది. జీఎల్‌పీ-1 హార్మోన్ మెదడు మీదా ప్రభావం చూపుతుంది. కడుపు నిండిన భావన కలిగించి, బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది.

మధుమేహం నియంత్రణలో లేని ఊబకాయులకు, బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారికి, భారీ ఊబకాయులకు, ఇతరత్రా శస్త్రచికిత్సల కోసం గ్లూకోజు మోతాదులు తగ్గించుకోవాలని అనుకునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. ఇది గంటలోనే పూర్తయ్యే చికిత్స. అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. గొట్టాన్ని ఆరు నెలల తర్వాత తొలగించొచ్చు. కావాలంటే ఏడాది వరకు కొనసాగించొచ్చు. అవసరమైతే మార్చి, కొత్తది వేసుకోవచ్చు. దీంతో రక్తంలో మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు కూడా 10-12% వరకు తగ్గటం విశేషం.

### జిగురుపొరను సరిదిద్దటం (డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్)

మధుమేహంతో బాధపడేవారిలో చిన్నపేగు తొలిభాగంలోని జిగురుపొర (మ్యూకస్) మందంగా తయారవుతుంది. దీంతో గ్లూకోజు మోతాదులను నియంత్రించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. దెబ్బతిన్న పొరను తొలగించి, పునరుత్తేజితం చేస్తే గ్లూకోజు స్థాయులూ నియంత్రణలోకి వస్తాయి కదా. డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్ (డీఎంఆర్) చేసే పని ఇదే. ఇందులో ముందుగా నోటి ద్వారా డియోడినంలోకి ఎండోస్కోప్‌ను పంపిస్తారు. అనంతరం జిగురుపొరలోకి సెలైన్ ద్రావణాన్ని ఎక్కించి, ఇతర పొరలు వేరయ్యేలా చేస్తారు. ఎండోస్కోప్ ద్వారా మరో ప్రత్యేక గొట్టాన్ని పంపిస్తారు. దీని చివర ఉండే వేడి బెలూన్ సాయంతో మందంగా మారిన జిగురుపొరను కాల్చేస్తారు. కొంత కాలానికి అక్కడ కొత్త జిగురుపొర పుట్టుకొస్తుంది.


### జిగురుపొరను కాల్చటం పునరుత్తేజితమైన జిగురుపొర

మందులతో గ్లూకోజు నియంత్రణలో రానివారికిది సురక్షితమైన, సమర్థమైన చికిత్స అనుకోవచ్చు. దీంతో హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతుంది. ఒక మాదిరి మధుమేహం గలవారికి మందుల అవసరం తప్పుతున్నట్టు, మధుమేహం మరీ ఎక్కువగా గలవారు మందుల మోతాదులు తగ్గించుకుంటున్నట్టు న్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని చేయించుకున్నాక అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. కాకపోతే ఇది తాత్కాలిక ప్రక్రియ. అవసరమైతే ఆర్నెళ్లకోసారి చేయాల్సి ఉంటుంది. మనదేశంలో దీన్ని ప్రయోగాత్మకంగానే చేస్తున్నారు.

### జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

బరువు, మధుమేహ చికిత్సలు చేయించుకున్నాక తొలి వారంలో ద్రవాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. లి 2-3 వారాల వరకు ద్రవాలతో పాటు మెత్తటి పదార్థాలు తినొచ్చు. లి 4వ వారం నుంచి రోజువారీ ఆహారం తీసుకోవచ్చు గానీ కేలరీలు తక్కువగా లభించేలా చూసుకోవాలి. లి ఆ తర్వాత కూడా ఆహార, వ్యాయామ నియమాలు కచ్చితంగా పాటించాలి.

# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపండులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లుగానూ పనిచేస్తాయి. అంటే రోగనిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా. కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది. ఆర్జినైన్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే పుండ్లు త్వరగా మానటానికీ దోహదం చేస్తుంది.

**విషతుల్యాలు పోగొడుతుంది:** పుచ్చపండులో నీరు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా ఇందులో ఖనిజాల పాళ్లు మెండు. అలాగే ఒంట్లో ఆమ్ల స్వభావాన్నీ తగ్గిస్తుంది. మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. అందువల్ల ఒంట్లో పేరుకుపోయిన విషతుల్యాలు పోగొట్టుకోవాలని భావించేవారికిది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**తక్షణ శక్తి:** పుచ్చపండు తేలికగా జీర్ణమవుతుంది. మంచి పిండి పదార్థాలు సైతం ఉండటం వల్ల తక్షణ శక్తినిస్తుంది. అందువల్ల నీరసం, నిస్సత్తువ వంటివి వెంటనే తగ్గుతాయి. మానసికంగానూ మంచి హుషారు, ఉత్సాహం చేకూరుతాయి.

**పలుకులూ మేలే:** పుచ్చకాయ గింజల్లోని పలుకుల్లో ఉండే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు సైతం మేలు చేసేవే. వీటిల్లో పీచు కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని ఇనుమడింపజేసేవే.

# ఎందుకీ నోటిపూత? సమస్య-సలహా



సమస్య: నేను గత 3 నెలలుగా నోటిపూతతో బాధపడుతున్నాను. ఏమాత్రం కారం తగిలినా నొప్పి, మంట పుడుతున్నాయి. రైబోఫ్లావిన్ మాత్రలు వాడాను. పెద్దగా ఫలితం లేదు. దీనికి కారణాలేంటి? పరిష్కారమేంటి?

సలహా: నోటిపూత (ఆఫ్థస్ అల్సర్లు) తరచూ చూసే సమస్యే. నాలుక, బుగ్గలు, పెదాల మీద ఎక్కడైనా పుండ్లు పడొచ్చు. కొందరికి చిగుళ్ల మీదా ఏర్పడొచ్చు. ఇవి చిన్నవే అయినా బాగా ఇబ్బంది కలిగిస్తాయి. ఏం తిన్నా నొప్పి, మంట వేధిస్తాయి. మీలాగే చాలామంది నోటిపూతకు ప్రధాన కారణం బి విటమిన్ల లోపమే అనుకుంటుంటారు. రైబోఫ్లావిన్ వంటి మాత్రలు కొనుక్కొని వేసుకుంటుంటారు. నిజానికివి ఎందుకు ఏర్పడతాయన్నది కచ్చితంగా తెలియదు. బి విటమిన్ల లోపంతో నోటిపూత రావటం అరుదనే అనుకోవచ్చు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు. కొందరికి మానసిక ఒత్తిడితో రావొచ్చు. ఇలాంటి పుండ్లు విద్యార్థుల్లో.. ముఖ్యంగా యుక్తవయసులో ఎక్కువగా చూస్తుంటాం. బుగ్గలు, పెదాల లోపలి భాగం పొరపాటున పండ్ల కింద పడటంతోనూ పుండ్లు ఏర్పడొచ్చు. కొన్నిరకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా హెర్పిస్ మూలంగానూ పుండ్లు ఏర్పడొచ్చు. కొందరికి సోడియం లారిల్ సల్ఫేట్‌తో కూడిన టూత్‌పేస్ట్, మౌత్‌వాష్‌లతోనూ తలెత్తొచ్చు. కాఫీ, గుడ్లు, ఛీజ్, మసాలాలు, పుల్లటి పదార్థాలు పడకపోవటమూ కారణం కావొచ్చు. జీర్ణాశయంలో పుండ్లకు దారితీసే హెలికోబ్యాక్టర్ పైలోరీ బ్యాక్టీరియా మూలంగానూ ఇవి ఏర్పడొచ్చు. సీలియాక్ డిసీజ్, క్రాన్స్, అల్సరేటివ్ వంటి జబ్బులూ దీనికి దారితీయొచ్చు. ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక సమస్యలతో బాధపడేవారిలోనూ చూస్తుంటాం.

మామూలుగానైతే నోటిపూత వారం, రెండు వారాల్లో దానంతటదే తగ్గుతుంది. పెద్దగా మందుల అవసరమేమీ ఉండదు. మీరు పుండ్లు ఎలా ఉన్నాయన్నది తెలియజేయలేదు. ఒకవేళ పుండ్లు పెద్దగా ఉన్నా, తరచూ వస్తున్నా, రెండు వారాలు దాటినా తగ్గకపోతున్నా, పుండ్లు పెదాల చివర్ల వరకు విస్తరిస్తున్నా, భరించలేని నొప్పి వస్తున్నా, పుండ్లతో పాటు జ్వరం వస్తున్నా చికిత్స అవసరమవుతుంది.

మీకు ఇలాంటి లక్షణాలేవైనా ఉంటే దగ్గర్లోని జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించటం మంచిది. కారణాలను విశ్లేషించి తగు చికిత్స చేస్తారు. మీకు ఏవైనా పదార్థాలు పడకపోతే వాటిని తినకపోవటం, పండ్లు కూరగాయలు ఎక్కువగా తినటం, నోటిని శుభ్రంగా ఉంచుకోవటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, కంటి నిండా నిద్రపోవటం ద్వారా వీటిని నివారించుకోవచ్చు.

# యూపీఎస్సీ కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ 2023 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు.

## -జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ రావు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** యూపీఎస్సీ నిర్వహించబోతున్న కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ 2023 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో యూపీఎస్సీ కి సంబందించి కంబైన్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ 2023 పోటీ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో 4 సెంటర్లలో నిర్వహిస్తున్నామని, మొత్తం 2962 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. 7 వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 వరకు కార్పొరేట్ ఫ్రాడ్స్ లాస్ అండ్ రెగ్యులేషన్స్ పరీక్ష , 8 వ తేది ఆదివారం ఉదయం 9:30 నుండి 11:30 వరకు సివిల్ ఇంజనీరింగ్ , మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు . అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు యూపీఎస్సీ గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను యూపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు.

విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు కూడా పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ అనుమతి వుండదని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ అబ్జర్వర్ ఎస్ హెచ్ రాహుల్ గార్గ్ , పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పాల్ కిరణ్, జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజంతో దేశ అభివృద్ధి సాధ్యం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆరోగ్యవంతమైన సమాజంతో దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పీ వి జి డి ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయు వైద్యశాలలో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఉద్యోగులు విద్యార్థులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకునే విధంగా ఆలోచన చేయాలని సూచించారు అనంతరం ఆయన స్వయంగా వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

కార్యక్రమంలో లీ హెల్త్ డొమైన్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఏ. లీలారాణి, శ్రీమతి టి రజిని కుమారి, టి. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండు రోజులు నిర్వహించే ఈ ఆరోగ్య శిబిరంలో ఉచితంగా విద్యార్థులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలను నిపుణులైన వైద్యులు, పోషకాహార నిపుణులు అందిస్తారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య వి విజయలక్ష్మి, పూర్వపాలక మండల్ సభ్యులు కృష్ణ మంజరి పవార్ దూర విద్యా సంచాలకులు కే విశ్వేశ్వరరావు, విద్యార్థులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తారు రోడ్ల నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగర ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం అను నిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని హెచ్.బి కాలనీ, సింహాద్రిపురం నందు సుమారు రూ.97 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని, 15వ వార్డులో సింహాద్రిపురం ప్రాంతంలో రెండు తారు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి త్వరలోనే విశాఖ నుండి పరిపాలన సాగిస్తారని తద్వారా విశాఖ నగరంతో పాటు ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ నగరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్ల ఆధునికరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం కృషి చేస్తున్నారని, తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమంలో అమలు చేశామని పేద ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ పార్టీ



విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీ లార్వాల్ ఆపరేషన్ కొరకు తాత్కాలిక సిబ్బంది నియామకం

విశాఖపట్నం అక్టోబర్, 05:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు నివారణ కొరకు జివిఎంసి పరిధిలో యాంటీ లార్వాల్ ఆపరేషన్ కొరకు 399 మంది సీజనల్ సిబ్బందిని నెల రోజుల (30 రోజులు) కొరకు తాత్కాలిక పద్ధతిపై నియమించడం జరిగిందని జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారని బయాలజిస్ట్ సాంబమూర్తి గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. డెంగ్యూ తీవ్రతను బట్టి సీజనల్ సిబ్బందిని కొనసాగించడం లేదా తొలగించడం జరుగుతుందని, కావున ప్రస్తుతం నియమించిన సిబ్బంది తాత్కాలిక ప్రతిపాదికన మాత్రమే నియమించడం జరిగిందని, అందుకు వారు ఎటువంటి దళారుల మాటలకు గాని, ప్రలోభాలకు మోసపోవద్దని జివిఎంసి అదనపు కమిషనర్ తెలిపారని బయాలజిస్ట్ తెలిపారు.

# గీతం జాతీయ స్థాయి మూట్‌కోర్టు పోటీలు ప్రారంభం




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలలో జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు గురువారం ప్రారంభం అయ్యాయి. గీతం మూట్ మరియు అడ్వకసీ కమిటి ఆధ్వర్యంలో అక్టోబర్ 8వ తేదీ వరకు గీతం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పేరుతో ఈ పోటీలను వర్చ్యువల్ విధానంలో ప్రముఖ న్యాయ నిపుణల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. కాగా పోటీలను లాంఛనంగా ప్రారంభించిన గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీల నిర్వహణ ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయవచ్చునన్నారు. న్యాయ విద్యను అభ్యషించే యువతకు వృత్తిలో ప్రవేశించడానికి ముందు ప్రాక్టికల్ శిక్షణగా మూట్‌కోర్టు పోటీలు ఉపయోగ పడతాయన్నారు. నవ సమాజ నిర్మాణానికి పటిష్టమైన న్యాయవ్యవస్థ అందుకు తగ్గ నిపుణులు అవసరమన్నారు. చట్టాలను లోతుగా అర్థం చేసుకుని సందర్భానికి తగిన విధంగా అన్వయించుకోవడానికి తగ్గ నైపుణ్యం మూట్ కోర్టు పోటీల ద్వారా కలుగుతుందన్నారు. విద్యార్థుల మధ్య జరిగే చర్చల ద్వారా నూతన ఆలోచనలకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. విశాఖ పట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వి.రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీలను నిర్వహించడాన్ని ఆయన అభినందిస్తూ సామాన్యులకు సహితం న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలలో పెంచాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు పరిశోధన దృష్టితో చట్టాలను, వివిధ తీర్పులను అవగాహన చేసుకుని విశ్లేషణాత్మకంగా అలోచించాలని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ కృత్రిమ మేధ, ఐపిఆర్ చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెళకువలుపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈనెల 8వ తేదీన జరిగే ఫైనల్స్‌లో విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతి అందజేస్తామన్నారు. పోటీల వివరాలను మూట్ కోర్టు పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్ వర్ధమాన్ పొవ వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 34కి పైగా ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 400 మంది న్యాయ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనున్నారని ఆయన తెలిపారు.

# శాస్త్రీయ ప్రగతి ప్రపంచ గతిని మార్చేస్తోంది

## - చంద్రయాన్‌విజయం దేశానికే గర్వకారణం - స్టార్టప్ రంగంలో యువత అడుగేయాలి

## - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** శాస్త్ర, సాంకేతక ప్రగతి ప్రపంచ గతిని మార్చేసిందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా షార్-ఇస్రో, రఘు విద్యాసంస్థలు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురువారం మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఇస్రో-షార్ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నా యన్నారు. చంద్రయాన్ విజయవంతం కావడంతో ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. ఈ ప్రయోగంతో భారతదేశ సాంకేతికత ఎంత గొప్పదో ప్రపంచానికి అర్థమైందని అన్నారు. చంద్రయాన్ ప్రయోగం ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీహరికోట నుంచి జరగటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. సైన్సు ప్రశ్నలను సంధిస్తుందని, ప్రయోగాల ద్వారా సమాధానం రా పట్టుకోవాలని మంత్రి అమర్నాథ్ అన్నారు. మూడు దశాబ్దాల కిందట కేవలం ల్యాండ్ లైన్ ఫోన్ మాత్రమే ఉండేదని. ఇప్పుడు సెల్ ఫోన్లు ప్రపంచ గతినే మార్చేసేయని ఆయన అన్నారు. అంతరిక్ష ప్రయోగాలకు ప్రాధాన్యత పెరుగుతున్న ఈ నేపథ్యంలో, ఈ రంగంలో స్పేస్ ఎంటర్ప్ర్యూనర్స్ అడుగు పెట్టవలసిన అవసరం ఉందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. భవిష్యత్తులో స్పేస్ టూరిజంకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన అన్నారు. నేటి యువతలో మార్పు రావాలని, స్టార్టప్‌లు ప్రారంభించే దిశగా అడుగులు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారం యువతకు అందిస్తామన్నారు.




గతంలో విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్‌పై ఆసక్తి చూపేవారని నేడు వైవిధ్యమైన ఉపాధి అవకాశాలను ఎంపిక చేసుకోవడం జరుగుతోందన్నారు. అదే సమయంలో యువతకు నూతన అవకాశ మార్గాలు ఏర్పడ్డాయన్నారు. మాతృభూమికి సేవ చేయాలనే తపన యువత కలిగి ఉండాలని సూచించారు. దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దే శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఉందన్నారు. అతరిక్ష రంగంలో భారత్ ప్రస్థానం ఎంతో ఉన్నతంగా జరుగుతోందన్నారు. రానున్న దశాబ్ధకాలంలో భారత దేశం స్పేస్ ఎకానమీ 10 శాతానికి చేరుకోవాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షవ్యక్తం చేశారు. విద్యార్థి మస్థిష్కంలో ఉద్భవించే ప్రతీ ప్రశ్న ఒక నూతన సమాధానాన్ని, ఆవిష్కరణకు నాందిగా నిలుస్తుందన్నారు. రఘు విద్యాసంస్థలు ఎంతో ఉన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎస్‌డిఎస్‌సి-షార్, ఇస్రో డిప్యూటి డైరెక్టర్ జి.రమేష్ బాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంతరిక్ష పరిశోధనలపై ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. స్టూడెంట్ కనెక్ట్ ప్రోగ్రాం షార్-శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పాల్గొంటారన్నారు. అంతరిక్ష పరిశోధన ఉపయోగాలు తెలిపే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందన్నారు. చంద్రయాన్ విజయం భారత్‌కి ఎంతో ప్రత్యేకమన్నారు. చంద్రుని సౌత్ పోల్‌పై అడుగిడిన తొలి దేశంలో భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. భారత్ మరింత శక్తివంతం కావాలంటే అంతరిక్ష రంగంలో మరింత ప్రగతిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. స్పేస్ టెక్నాలజీ రంగంలో స్టార్టప్స్‌ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటి రంగంలో సమానంగా అంతరిక్ష రంగంలో భారత్ ప్రతిభ చూపాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా దేశం ఆర్ధికంగా బలోపేతం కావడం సాధ్యపడుతుందన్నారు. యువత చిప్ మానుఫాక్చరింగ్‌పై దృష్టిపెట్టాలని సూచించారు. చంద్రయాన్ విజయం యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని గణనీయంగా పెంపొందించిందన్నారు. రఘు కళాశాల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతు షార్-ఇస్రో ఉత్తరాంధ్ర యువతకు ఉపయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.భారతీయ అంతరిక్ష ప్రయోగాలు, ఆవిష్కరణలు, ఆలోచనలను తెలుసుకుని, ముందుకు తీసుకువెళ్లే దిశగా యువతను సమాయత్నం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని తాను భావిస్తున్నానన్నారు. కార్యక్రమం విశాఖ రీజియన్ సబ్ కమిటీ చైర్మన్ జి.అప్పన్న మాట్లాడుతూ ప్రపంచ అంతరిక్ష దినోత్సవాలకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు తెలియజేశారు. నాలుగు రోజులు నిర్వహించే కార్యక్రమాలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. అనంతరం షార్ - ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.తొలిరోజు కార్యక్రమాలలో భాగంగా ఫోటోగ్రఫీ పోటీలు, యూజీ, పీజీ విద్యార్థులకు తొలిదశ క్విజ్ పోటీలు జరిపారు. అనంతరం కళాశాల తరపున మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ని సత్కరించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com